12404880I

బ్రహ్మచర్యమనగా పవిత్రమైన భావములతో, పవిత్రమైన చర్యలతో, పవిత్రమైన దేహముతో కూడుకున్న జీవితము. కాని దురదృష్టవశాత్తు బ్రహ్మచర్యమనగా కేవలము వివాహము కాకుండగా జీవితాన్ని యేదో ఒక విధముగా గడుపుకోటమని భావిస్తున్నాము. బ్రహ్మ మరియు చర్యము. అనగా యే చర్యను మనము అనుభవించినా, ఏ భావమును సంకల్పించినా, ఏ కార్యములో ప్రవేశించినా సమస్తము బ్రహ్మ భావములో చూడటమే బ్రహ్మచర్యము. సర్వత్రా భగవంతుడు వున్నాడనే భావము చేత చరించటమే బ్రహ్మచర్యము. కనుక యీ పవిత్రమైన భావములతో దివ్యమైన చర్యలతో, నిస్వార్థమైన సేవలతో గడపటమే బ్రహ్మచర్యము యొక్క ప్రధానలక్షణము.

మానవ జీవితములోని నాలుగాశ్రమములు ఒక సౌధములోని నాలుగు అంతస్థులవంటివి. ఆసౌధమునకు క్రింది అంతస్థు బ్రహ్మచర్యము, రెండవది గృహస్థము మూడవది వానప్రస్థము. నాల్గవది సన్యాసము. అనగా యీ బ్రహ్మచర్యమనేది మిగిలిన మూడింటికి ఆధారభూతమై వుంటుంది. బ్రహ్మచర్య బ్రహ్మచర్యము, గృహస్థ బ్రహ్మచర్యము, వానప్రస్థ బ్రహ్మచర్యము, సన్యాస బ్రహ్మచర్యము. యిలా అన్నింటిలోను బ్రహ్మచర్యము అంతర్గతమై వుంటుంది. అన్నింటిలోనూ యీ పవిత్రతను ప్రవేశపెట్టినట్లైతే ఈ బ్రహ్మచర్యమునకు సరైనఅర్థము లభిస్తుంది.

మానవుడనగా పవిత్రమైనటువంటి వాడు. మానవుడనగా గుర్తింపు కలిగినవాడు. మానవుడనగా నమ్మకము కలిగిన వాడు. మా అనగా ఎప్పటికి, నవ అనగా క్రొత్తగా ఉంటే ఎప్పటికి క్రొత్తగావుండే వాడు. క్రొత్తదనమంటే పవిత్రత అని అర్థము. పవిత్రమైన మానవత్వాన్ని పవిత్రమైన చర్యలతో, పవిత్రమైన భావంతో గడుపటమే బ్రహ్మచర్యము. కనుక బ్రహ్మచర్యమనగా లోకసంబంధమైన అర్థం కాకుండా మానసికంగా అంతర్గతమైన దివ్యత్వాన్ని అర్థము చేసుకొని వర్తించటమే

గృహస్థమునకు, వానప్రస్థమునకు, సన్యాసమునకు బ్రహ్మచర్యములో చాలా ప్రధానమైన సంబంధము వున్నది. విద్యార్థి దశ చాలా ప్రధానమైనది. మిగిలిన మూడుదశలు కూడ విద్యార్థి దశపైనే ఆధారపడి వున్నది. విద్యార్థి దశలో అనుభవించే పవిత్రతపైనే మిగిలిన మూడు ఆశ్రమములు పవిత్రత ఆధారపడి యుండును. కనుక యీ నాలుగు అంతస్థుల సౌధములో మొదటి దానికి పునాది చాలా భద్రముగా వుండాలి. క్రింది అంతస్థుకి మంచి భద్రమైన పునాది వున్నప్పుడే మిగిలిన మూడు అంతస్తులు కూడను భద్రంగా వుంటాయి. క్రింది అంతస్థు కూలిపోతే మిగిలిన అంతస్తులన్నీ కూలిపోతాయి. కనుక బ్రహ్మచర్యములో మానవత్వాన్ని పవిత్రముగా వుంచుకోవాలి. వాక్కు పవిత్రము. మనో పవిత్రము. చిత్త పవిత్రము, క్రియా పవిత్రము యీ నాలుగు పవిత్రములతో కూడినదే బ్రహ్మచర్యము. ఏది

చూచినాగాని బ్రహ్మ భావముతో దానిని అర్పితము చేయటమే - అదే బ్రహ్మచర్యము

జీవితములో మనకు కావలసిన వస్తువులలో అతి ముఖ్యమైనది అన్నము. ఈ అన్నమే లేకపోతే జీవితమే వుండదు. కనుకనే జీవితము అన్నమయముగా వుంటుంది. కేవల అన్నము తిని తృప్తి పడే స్వభావము కాదు మానవునిది. కడుపు నిండినంత మాత్రమున మనసు నిండదు. జీవితము సంతృప్తి పొందదు. కనుకనే దేహమునకు అన్నము అవసరమైనట్లే ఆనందము మనస్సుకి అత్యవసరము. ఆనందముతో కూడినటువంటి జీవితమే మానవుని పూర్ణజీవితము. జీవితములో ఆనందము నింపటానికి ప్రథమ సోపానము బ్రహ్మచర్యదశ. బ్రహ్మచర్యమునకు ప్రధానమైన లక్షణములు మూడు. దివ్యమైన భావాలు పెంపొందించుకోటం, సుగంధపూరితమైన ఆలోచనల్ని అభివృద్ధి చేసుకోటం, అచంచలమైన భావాల్ని అలవరచుకోటం. అప్పుడే యీ అన్నమయములో ప్రారంభమైన జీవితము ఆనందమయముగా మారిపోతుంది.

ఈ నాటి మానవునికి యింటి నిండా బిడ్డలు, కంటి నిండా నిద్ర, ఒంటి నిండా బట్ట వున్నప్పటికీ జీవితములో సుఖము లేదు. అధికారము వల్లగాని, ధనము వల్లగాని ఉద్యోగము వల్లగాని శాంతి పొందుదామనుకోటం చాలా వెర్రితనము. ఈ శాంతి అనేది మన ప్రవర్తన నుంచి ఆరంభమవుతుంది. మన ఆలోచనల చేత ఆరంభమవుతుంది. మన ఆలోచనలు పవిత్రమైనప్పుడు, పవిత్రమైన కర్మలలో ప్రవేశిస్తాము. కర్మలు పవిత్రమైనప్పుడు మన జీవితము పవిత్రముగా, ప్రశాంతముగా వుంటుంది. కనుక అశాంతి దూరము కావటానికి మన ఆలోచనలు మన ప్రవర్తనే మూలకారణము.

ఈనాడు మానవునికి అవసరమైన అన్నమునకు కొరత యేర్పడింది. కారణమేమిటి? మానవుని సంకల్పములే దీనికి కారణము. యజ్ఞయాగాది క్రతువులు విసర్జిస్తూ వచ్చాము. యజ్ఞమనగా కేవలము ఒక హోమము ముందు కూర్చొని మంత్రములను జపించటము కాదు. యజ్ఞమంటే త్యాగభావము. ఈ త్యాగభావము మనలో పూర్తిగా దూరమైంది. భోగభావము అధికమైంది. భోగభావము చేత బాహ్యమైన ఆకర్షణ అధికమవుతున్నది. ఈ బాహ్య ఆకర్షణ అధికము కావటం చేతనే మానవుడు తన తత్వాన్ని తాను మరచిపోతున్నాడు. అందువల్ల అనేక దుఃఖములకు గురౌతున్నాడు. ఉదాహరణ. ఒక నల్ల తుమ్మెద మంచి చేవ పట్టిన కర్రనైనా తన ముక్కుతో పొడిచి తొలిచి ఒక రంధ్రాన్ని యేర్పరుస్తుంది. మానవుని దేహాన్నైనా తొలిచి వేస్తుంది. అదే కర్ణుని క్షాత్ర ధర్మానికి సరైన గుర్తు. తన తొడ మీద పరుండినప్పుడు యీ పురుగు తొడ తొలుచుకొని పోయినప్పటికి పట్టించుకోకుండా వున్నాడు కర్ణుడు. ఈ పురుగుకి యింత శక్తి వుంది. కాని యిదే పురుగు ఒక పద్మంలో ప్రవేశించి ఆ పద్మము మూసుకుపోగానే ఆ సున్నితమైన రెక్కల్ని దాటి బయటకు రాలేకపోతున్నది. ఇంత బలమైన తుమ్మెద యీ సున్నితమైన పద్మము లోపల నుంచి బయటకు రాలేకపోవటానికి కారణము యేమిటి? ఆ పుష్పములో వుండే మధురమైన మకరంద

124048803

మున్గుతూ తన యొక్క దివ్యత్వాన్ని మరచిపోతున్నది. అదే విధముగా యీనాటి మానవుడు తన చుట్టూ తన యింటిలో సర్వత్రా వుండే దైవత్వాన్ని విస్మరించి తానూ దివ్యస్వరూపుడననే విశ్వాసము కోల్పోయి కేవలము భౌతికమైన విషయ వాంఛల చేత మత్తుడై తన శక్తిని మరచి పోతున్నాడు

జగత్తులో ఒక్కటి కూడా శాశ్వతమైనటువంటిది లేదు. ఉన్నది ఒక్కటే శాశ్వతము. అదే దైవత్వము. ఆ దైవత్వము మనసులో భద్రపరచుకోవాలి. బంధువులు, మిత్రులు ఎవరు కూడా అంత ఆనందమును అందించలేరు. ఒక చిన్న ఉదాహరణము. ఇప్పుడు జైన్ మాట్లాడినాడు. నిజంగా వారింటి పరిస్థితి తనకు తాను చెప్పుకోలేకపోయాడు. ఒక్క సంవత్సరములో తల్లి తండ్రి యిద్దరిని కోల్పోయినాడు. వారు మొత్తము ఎనిమిది మంది పిల్లలు. అంతా చిన్న చిన్న పిల్లలు పాపం. వారిని ఎవ్వరూ ఆదుకోలేదు. వారిని సమాధాన పరచటానికి ఎవరికి సాధ్యము? ఒక్క దైవత్వానికి మాత్రమే సాధ్యం. ఆ రెండవ దినమున వారందరిని పిలచి నేను మాట్లాడినాను. అందరి ముఖములు నవ్వు ముఖములైనాయి. నాటి మొదలు నేటి వరకు అందరు సాయిమాత సాయిమాత సాయిపిత అనే భావముతో నిండిపోయారు. ఈ విధముగా ఏ మిత్రుడైనా చేయగలడా? మిత్రులు, బంధువులు వచ్చి వారి శోకాన్ని అభివృద్ధి పరచేవారే కాని చల్లార్చేవారు లేరు. దివ్యత్వమనే గుణమే వారినందరిని కాపాడింది. దైవాన్ని నమ్ముకొన్న వారికి యే విధమైన బాధలు వుండవు. కష్టాలు పర్వతాలవలె వస్తాయి. మంచువలె మాయమవుతాయి. కనుక దైవముపై విశ్వాసాన్ని మీరు అభివృద్ధి పరచుకొని స్థిరపరచుకోవాలి.

నమ్మి చెడిన వాడు యీ లోకాన లేడు, లేడు. నమ్మక చెడినవారున్నారు గానీ. అన్నింటికి మూలము నమ్మకము. ఈ నాడు చిత్రాల్ని, వార్తా పత్రికలను, నవలల్ని, నాటకాల్ని, పంచాంగములను అన్నింటిని నమ్ముతున్నారు. కాని పవిత్రమైన భగవద్వాక్యమైన తత్వమసి, ప్రజ్ఞానం బ్రహ్మ, అహం బ్రహ్మాస్మి' అనే వేద వాక్యాలను నమ్మటం లేదు. అనిత్యము, అశాశ్వతమైన విషయాల్ని నమ్మి మోసపోతున్నారు. కాని దివ్యవాణిని నమ్మలేకపోతున్నారు. ఈ నాటి మానవుని ప్రభావం యిలా దిగజారిపోయింది. కారణం దైవ విశ్వాసానికి దూరం కావటం, లోక విశ్వాసానికి సన్నిహితము కావటం. కనుక యీనాడు మనము చేయవలసింది దైవ విశ్వాసము అధికము చేయటం. ఇది యీనాటి యువకులకు అత్యవసరము. వారు అనేకమైన ప్లానులు వేసుకుంటూ పోతున్నారు. కానీ యీ ప్లానుల వలన యే మాత్రము శాంతి చిక్కదు. దైవ విశ్వాసముతో యే ప్లానైనా వేసుకో, అయితే దైవమునకు సంబంధించిన ప్లాను వెయ్యాలి. దైవ విశ్వాసముతో తప్పు మార్గములో పయనించి దైవ విశ్వాసానికి విరుద్ధముగా ప్రవర్తించకూడదు.

పురుషార్థము కేవలము పురుషులకేనా స్త్రీలకు కాదా అని కొందరు భావిస్తారు. అయితే యిక్కడ అర్థం కేవలం పురుషుడు అని కాదు. దేహములో నఖశిఖ పర్యంతము చైతన్య శక్తికే 'పురుష' అని పేరు. కేవలము దేహాన్ని పురస్కరించుకొని పురుషుడు కాదు. ప్రతి దేహ

124048804

మనందు కూడా ఆ చైతన్యము వున్నది. కనుక స్త్రీ పురుషులందరికి యీ పురుషార్థము అత్యావశ్యకము దీనినే పరమ పురుషార్థము అన్నారు.

నీతినే character అన్నారు. దీనినే పురుషార్థము అన్నారు కూడా. దీన్నే పౌరుషము అన్నారు. ఇదే పరసనాలిటీ అయింది. క్రీస్తు పూర్వము నుంచి పవిత్రమైన వాటిని పర్సోనా అని పిలుస్తూ వచ్చారు. పర్సోనా అంటే పవిత్రము కాబట్టి పవిత్రత అనేది అందరిలోనూ వున్నది కాబట్టి దీనినే Person అన్నారు. పరసోనా నుంచే Person వచ్చింది. Person నుంచి Personality వచ్చింది. అంటే దీని అర్థము పవిత్రము మానవ జీవితమని. బ్రహ్మచారియైనా గృహస్థుడైనా, వానప్రస్థుడైనా, సన్యాసియైనా యీ పవిత్రతను కోల్పోరాదు. కనుక పవిత్రతను అభివృద్ధి పరచుకునే వాడు ఎవరైనా బ్రహ్మచారియే.

హనుమంతునికి వివాహమైంది. సువర్చల ఆయన భార్య. ఐనా ఆయన శుద్ధ బ్రహ్మచారియే. అనగా నిరంతరము రామచింతన యందే వుండేవాడు. ఎప్పుడూ భగవంతుని గురించే ఆలోచన. అంటే నిరంతరము బ్రహ్మచర్యమే చేస్తూ వుండేవాడు. రామపట్టాభిషేక సమయములో రాముడు అందరికి రకరకములైన బహుమతులు యిచ్చారు. అప్పుడు సర్వకాల సర్వావస్థల లోను తమకు సేవచేసే హనుమంతునికి ఒక్క బహుమానమైనా కూడా యీయలేదే అని సీత బాధపడింది. 'అతనికి యివ్వదగ్గ బహుమానం నా దగ్గర ఒక్కటి కూడా లేదు. నన్ను నేనే యిచ్చుకుంటా'నన్నాడు రాముడు. వెళ్ళి హనుమంతుని గాఢముగా కౌగలించుకున్నాడు. అప్పుడు సీత 'కేవలం భౌతికముగా స్పర్శ అందిస్తే అది బహుమానం ఎలా అవుతుంది' అని తన తండ్రి జనక మహారాజు తనకిచ్చిన ముత్యాలహారము తీసి హనుమంతునికి యిచ్చింది.

రఘుపతి కార్యము యీడేర్చిన కపిరాజ శిఖామణి నీవయ్యా
అదనున పురిగాని జగముల వెలసిన హనుమద్గురుడవు నీవయ్యా
పరిపరి లంకా పురమును జొచ్చిన పురవర శౌర్యము నీవయ్యా
పరిపరి విధముల జానకి వెదకిన అమిత పరాక్రముడవు నీవయ్యా
రఘుపతి కార్యము నెరవేర్చిన కపిరాజ శిఖామణి నీవయ్యా.

'రామకార్యమును నెరవేర్చిన కపిరాజ శిఖామణివి నీవు' అన్నది సీత. నీవే లేక పోతే రామకార్యము నెరవేర్చే వారెవరు. అని ఆమె ఆ మాల అందించింది. అందరూ చూస్తున్నారు. ఆ ముత్యాల హారాన్ని తుంచేసాడు హనుమంతుడు. ఒక్కొక్క ముత్యాన్ని కొరికి పారేస్తున్నాడు. సీతకు అంతరార్థము తెలుసు. కానీ మిగిలినవారికి బాహ్యమైన క్రియయే కనుపిస్తున్నది. 'కోతికి యెంత హారమిచ్చినా కోతిబుద్ధులు పోతాయా, విలువైన ముత్యాల్ని కొరికి పారేస్తున్నాడే!' అనుకున్నారు అందరు. వీరందరికి సరైన పాఠము నేర్పాలని సీత హనుమంతుని అడిగింది. 'హనుమంతా విలువైన ముత్యాల్ని ఎందుకు కొరుకుతున్నావు. కొరకటం చెవిదగ్గర పెట్టుకోటం పారవేయటం ఏమిటది' అన్నది. 'అమ్మా ఏ ముత్యములోనైనా రామనామము వున్నదేమోనని చూస్తున్నాను' అన్నాడు. 'పిచ్చివాడా! ముత్యములో రామనామము వుంటుందా' అన్నది సీత. 'రామనామము లేని ముత్యాలు నాకు రాళ్ళతో సమా

124048805

నము. వజ్రములైనా, ముత్యాలైనా, మాణిక్యములైనా, మరకతములైనా సరే రామనామము లేకపోతే నాకు
మట్టితో సమానమే. సర్వత్రా రామనామమే కావాలి. రామనామము లేనిది నా దేహములో అణు
మాత్రము కూడా లేదు' అని తన చేతిపైన గల ఒక వెంట్రుకను తీసి రాముని చెవిదగ్గర పెట్టా
డు. ఆ వెంట్రుక కూడా రామ్ రామ్ రామ్ అని శబ్దము చేయసాగింది. అతని దేహమంతా రామ
నామంతో నిండిపోయింది. కనుక సర్వకాలములందు రామ చింతన చేయుటవలన హనుమం
తుడిట్టి బ్రహ్మచారి అన్నారు.

'రామా! దేహభావంతో నీవు ప్రభుడవు. నేను సేవకుడను. మనో భావము
తో నీవు బింబమువు. నేను ప్రతిబింబమును. ఆత్మభావంతో నీవే నేను. నేనే నీవు.' అన్నాడు.
హనుమంతుడు. ఈ మూడు భావములతో కూడినట్టిదే బ్రహ్మచర్యము. దేహములో దానవత్వా
న్ని, జీవంలో ప్రతిబింబ తత్వాన్ని, ఆత్మలో ఆత్మ తత్వాన్ని అనుభవించుటయే బ్రహ్మచర్యం.
జీవితములోని మిగిలిన మూడు ఆశ్రమాలలోను బ్రహ్మచర్యము అంతర్వాహినిగా వుండాలి.
కాబట్టి విద్యార్థులు బ్రహ్మచర్య దశను చాలా జాగ్రత్తగా తీర్చిదిద్దుకోవాలి. పవిత్ర భావాల్ని
పెంచుకోవాలి. అప్పుడే పవిత్రమైన చర్యలు పెంపొందుతాయి. ఈ రెండింటికి అవినాభావ
సంబంధము వున్నది. ఈ రెండింటి సమైక్యతయే జీవితము. పవిత్రతయే బ్రహ్మచర్యము.
కనుక విద్యార్థులు ఎప్పుడు ఏ ఆశ్రమములో ప్రవేశించినా పవిత్రతను ప్రాణప్రదముగా చూ
సుకోవాలి. అప్పుడు వారి జీవితము ఆదర్శవంతమైనదిగా వుంటుంది.

తెనాలి రామకృష్ణుడు కృష్ణదేవరాయల ఆస్థానములో వుంటూ చకచకా స
మయస్ఫూర్తితో ప్రసంగిస్తూ సంభాషిస్తూ వుండేవాడు. ఇందువల్ల అష్టదిగ్గజ కవులలో మిగి
లిన వారికి యీయన మీద కొంచెం ద్వేషము కలిగేది. ఒక రోజున కృష్ణదేవరాయలు కవులు
నందరిని పరీక్షించాలని అనుకున్నాడు. 'ఓ పండితులారా! ఈనాడు నా ప్రశ్నకు ఎవరు స
మాధానము చెప్తారో వారిని అష్టదిగ్గజములలో ప్రథములుగా పరిగణిస్తాను. రేపటి లోప
ల నా ప్రశ్నకు సమాధానము చెప్పాలి!' అన్నాడు. అష్టదిగ్గజములు సరే అన్నారు. కృష్ణదేవ
రాయలు చెప్పాడు - ఐదు అక్షరములు గల పదమును తయారు చెయ్యాలి. ఒక్కొక్క అ
క్షరము ఒక్కొక్క భాషలో వుండాలి. ఒక అక్షరానికి ఒక భాషలో ఏమి అర్థమో మరొక
అక్షరానికి మరొక భాషలో అదే అర్థము వుండాలి. అలా ఐదు భాషల నుంచి ఐదు అక్ష
రాలు తీసుకురావాలి. ఈ ఐదు అక్షరములు చేరి ఒక పదం రావాలి. ఆ పదమునకు వే
రే అర్థము వుండాలి. దీనికి ఎవరైనా రేపటి లోపల సమాధానము చెప్పాలి!' అన్నాడు.
కవులందరికి చాలా దిగులు కలిగింది. 'రాత్రి అంతా ఆలోచించాలి. ఇంటికి వెడితే నిద్ర
వస్తుందేమో' అని తన బావమరిది యింటికి వెళ్ళాడు తెనాలి రామకృష్ణుడు. వారిం
ట్లో పశువుల శాల, ఎక్కువ పశువులు వున్నాయి. అక్కడ దోమలు కూడా ఎక్కువగా వున్నా
యి. అక్కడ పడుకుంటే నిద్రరాకుండా వుంటుందని రామకృష్ణుడు ఆ పశువుల కొట్టము
లో ఒక మంచం వేసుకొని పడుకున్నాడు. రాజుగారు యిచ్చిన సమస్యగురించి ఆలోచిం

పనోగాడు. తాదాత్మ్య భావనతో ప్రతి పదాన్ని యోచన చేయటం ప్రారంభించాడు. అర్ధరాత్రి ఒక ఆవు దూడను ప్రసవించింది. వెంటనే రామకృష్ణుడు బావను పిలిచాడు. 'బావా బావా ఆవు ఈనుతోంది' అన్నాడు. లోపలనుండి 'ఏ ఆవ్ రా బావా?' అన్నాడు. రామకృష్ణుడు వెంటనే ఈ పదాన్ని పట్టుకున్నాడు. ఇందులో ఐదు అక్షరాలున్నాయి. బాగుందనుకున్నాడు. ఈ పదమే జపం చేస్తూ కూర్చున్నాడు. తెల్లవారిన తరువాత ఆస్థానానికి వెళ్లాడు. కృష్ణదేవరాయలు అడిగాడు 'అందరూ సిద్ధంగా వచ్చారా?' అని. మిగిలిన వారు లేదు అన్నారు. రామకృష్ణుడు 'నేను సిద్ధమే' అన్నాడు. చెప్పమన్నాడు రాయలు. 'ఏ ఆవ్ రా బావా' అన్నాడు రామకృష్ణుడు. దాని అంతరార్థాన్ని ఇలా వివరించాడు. 'ఏ' అంటే మరాఠీలో రా అని అర్థము. 'ఆవ్' అంటే హిందీలో రా అని అర్థము. 'రా' అంటే తెలుగులో అర్థము రమ్మని. బా అంటే కన్నడములో రా అని అర్ధము. వా అంటే తమిళములో రా అని అర్థము. కాబట్టి ఐదు భాషలలోనుంచి ఐదు అక్షరాలున్నాయి. ఈ ఐదు అక్షరాలతో ఒక పదమైంది. ఆయా అక్షరాలకు ఆయా భాషలలో ఒక్కటే అర్థం.

రామకృష్ణుడు నిరంతరము తాదాత్మ్యభావనతో వుండటం వల్లనే అతనికి సమాధానము చెప్పటం సాధ్యమైంది. అదే ఏకాగ్రత వల్ల సర్వము సమకూరుతుంది. అదే విధముగా ఏకాగ్రతతో దైవత్వాన్ని కూడా సాధించవచ్చు.